بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 03.02.2023 (Telugu)**

# హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానవంతమైన ఉపదేశముల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, స్థాయి అంతస్తు, గొప్పతన వివరణ

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.02.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ శుభములను తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ శుభములు, అనుగ్రహముల ద్వారము ఎల్లప్పుడు కొనసాగును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో అది ప్రత్యేకంగా, కాంతివంతముగా ఉన్నట్లు అది ప్రతి యుగములో అదే విధంగా ఉండును.

అధిక ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను వీడిన విషయము నిజమే. అయినను పవిత్ర ఖుర్ఆన్ కాంతులు, అనుగ్రహములు, దాని ప్రభావములు సదా సజీవముగా, తాజాగా ఉండును. దీనిని నిరూపించుటకే ఇప్పుడు నేను పంపబడ్డాను. అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు వివిధ కాలములలో తన సహాయము, దృవీకరణ కొరకు తన దాసులను పంపుతుండెను. ఎందుకనగా అతడు ఇట్లు వాగ్దానము చేసెను. اِنَّا نَحۡنُ نَزَّلۡنَا الذِّکۡرَ وَ اِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ అనగా ఈ చర్చ (ఖుర్ఆన్)ను మేమే అవతరింప జేసితిమి. నిశ్చయముగా మేమే దానిని రక్షింతుము.

కావున ఈ కాలములో అల్లాహ్ తఆలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసున్ని పవిత్ర ఖుర్ఆన్ ప్రచారము, రక్షణ కొరకు పంపెను. ప్రజలకు కనుమరుగైన జ్ఞానములు వారి (అ) కు ప్రసాదించబడెను. పవిత్ర ఖుర్ఆన్ ప్రభుత్వమును ప్రపంచములో స్థాపించుటకు వారు (అ) అవతరించారు. కాని దురదృష్టశాత్తు నామమాత్రపు ఉలమాలు ఆరంభము నుండే వారి దావాను వ్యతిరేకించుటనే తమ ఉద్దేశ్యముగా చేసుకొనిరి. వివేకముతో కూడిన విషయమును వినుటను కూడ వారు ఇష్టపడరు. అమాయక ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. పాకిస్తాన్‌లో నామమాత్రపు ఉలమాలు అప్పుడప్పుడు ఉప్పొంగుతుంటారు. త్వరగా ఉచిత ఖ్యాతినాశించు రాజకీయ నాయకులు, అధికారులు వారితో జతకడతారు. తద్వారా వివిధ సాకులతో అహ్మదీయులను వ్యతిరేకతకు గురిచేస్తుంటారు. గత కొంత కాలము నుండి పవిత్ర ఖుర్ఆన్ మార్పులు, అవమానమునకు పాల్పడుతున్నారనే నెపంతో కల్పిత వాజ్యములు అహ్మదీయులపై మోపుటకు ప్రయత్నిస్తున్నారు. వారి ద్వారా నష్టము కలుగకుండా అల్లాహ్ తఆలా రక్షించుగాక! ఈ నిరాధార, క్రూర నిందలు మోపి బంధించిన అహ్మదీయులను

అల్లాహ్ తఆలా త్వరగా విడుదలకు సహకరించుగాక!

ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా మాత్రమే పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానములు తెలుస్తున్నవి. అహ్మదియ్య జమాఅత్ మాత్రమే ఈ కర్తవ్యమును నిర్వహిస్తుంది. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ ఉపదేశములు, రచనలలో పవిత్ర ఖుర్ఆన్ స్థాయి, అంతస్తు, విజ్ఞానము గురించి తెలిపిన అంశములను నేడు నేను ప్రస్తావింతును.

పవిత్ర ఖుర్ఆన్ పరిపూర్ణ, సంపూర్ణ బోధన గురించి ఒక చోట వారు (అ) ఇట్లనిరి. నా నమ్మకమేమనగా పవిత్ర ఖుర్ఆన్ బోధన సంపూర్ణమైది. అందులో లేని మరొక సత్యము లేదు. కాని సమస్త సమస్యలకు పవిత్ర ఖుర్ఆన్ నుండి పరిష్కారము కనుగొనుట, దాని సంక్షిప్త బోధనల వివరములను అల్లాహ్ తఆలా ఆశయము మేరకు విశ్లేషించుట ప్రతి ఒక్క పరిశోధకునికి, మౌల్వీకి సాధ్యము కాదని కూడ నేను స్పష్టముగా తెలుపదలచితిని. సువార్తవాణి ద్వారా ప్రవక్తుత్వ లేదా గొప్ప దైవ మిత్రుత్వ సహాయము పొందిన వ్యక్తికి మాత్రమే ఇది సాధ్యమగును.

మార్గదర్శనమునకు ప్రప్రథమ మార్గము పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. మీ మార్గదర్శనము కొరకు అల్లాహ్ తఆలా మూడు మార్గములను మీకు అందించెను. మొట్టమొదటిది పవిత్ర ఖుర్ఆన్. ఇందులో దైవ ఏకత్వము, గొప్పతనము, వైభవ ప్రస్తావన గలదు. యూదులు క్రైస్తవుల మధ్య ఉన్న విభేదాలన్ని ఇందులో పరిష్కరించబడెను. దేవున్ని తప్ప మరెవరిని ఆరాధించకూడదని పవిత్ర ఖుర్ఆన్‌లో హెచ్చరించబడెను. కావున మీరు జాగ్రత్తగా వుండండి. దేవుని బోధన, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శనమునకు విరుద్ధంగా ఒక్క అడుగు కూడ వేయకండి. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏడు వందల (700) ఆదేశములలో ఒక్క ఆదేశమును విస్మరించిన వ్యక్తి తన స్వహస్తాలతో తన కొరకు మోక్షపు తలుపును మూసుకొను నట్లగును. అల్లాహ్ తఆలా నన్నుద్దేశించి (సువార్తవాణిలో) ఇట్లనెను. اَلْخَيْرُ كُلُّهُ فِي الْقُرْاٰنِ అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. ఇదే నిజమైన విషయము.

వారు (అ) ఇట్లనిరి. ఇటువంటి గ్రంథము మీకు ప్రసాదించి అల్లాహ్ తఆలా మీపై చాలా పెద్ద ఉపకారము చేసెను. మీకిచ్చిన ఈ వరమును మీరు గౌరవించండి. ఇది చాలా గొప్ప ధనము. పవిత్ర ఖుర్ఆన్ అవతరించనిచో ప్రపంచము మొత్తం ఒక మలిన మాంసపు ముక్క వలె ఉండెడిది. పవిత్ర ఖుర్ఆన్ ఎంతటి గొప్ప గ్రంథమనగా దీనితో పోల్చినచో ఇతర మార్గదర్శనములన్నియు విలువలేనివే.

పవిత్ర ఖుర్ఆన్ సర్వోత్తమ గ్రంథమని తెలుపుతు వారు (అ) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సర్వోన్నత ప్రవక్త. కావున పవిత్ర ఖుర్ఆన్ సర్వోత్తమ గ్రంథము. ఇక దీనిలో లేని ఎటువంటి వాక్యము లేదా నమాజ్ లేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన దానిని విడిచినచో మోక్షము లభించదు. దానిని విడిచి పెట్టిన వాడు నరకములో ప్రవేశించును. ఇదే మా మతము, మా విశ్వాసము. దీనికి తోడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దైవ సంభాషణల, సువార్తవాణీల ద్వారము తెలిరిచే ఉన్నది. ఈ ద్వారము వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ సత్యము, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమునకు అనుక్షణం తాజా సాక్ష్యముగా నిలుస్తుంది.

వారు (అ) ఇట్లనిరి. ఇస్లాం ఉద్దేశములలో గల విషయమేమనగా అల్లాహ్‌కు సాటిగా మరెవరు

లేరని నాలుకతో చెప్పడంతో పాటు వాస్తవంగా అర్థము చేసుకోవలెను. స్వర్గము, నరకము పట్ల కేవలం ఊహాజనిత విశ్వాసముండ కూడదు. నిజంగా ఈ జీవితములోనే ఆ స్వర్గ పరిస్థితులను తెలుసుకోవలెను. ఇదే ఇస్లాం మహా గొప్ప ఉద్దేశముగా ఉండును, ఉన్నది. ఇదెంతటి పవిత్ర, పరిశుద్ధ ఉద్దేశమనగా దీనికి సమానమైన ఉదాహరణను ఏ జాతియు తమ మతములో చూపించలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు ఈ ప్రమాణమును హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు అందుకోవలసిన అవసరమున్నది. అహ్మదీయులు కేవలం మాజీ కథలనే చెప్పక నేడు కూడ సజీవ గ్రంథము, సజీవ ప్రవక్తను విశ్వసించే వారిపై అల్లాహ్ తఆలా శుభములు అవతరిస్తాయని మేము నమ్ముతామని ప్రపంచమునకు చెప్పవలసిన అవసరమున్నది. మనపై అవిశ్వాస తీర్పులు వెల్లడించే వారికి చెప్పవలసిన అవసరమున్నది. నేడు కూడ అల్లాహ్ తఆలా సంభాషిస్తున్నడని మేము నమ్ముతాము.

ఇంకా వారు (అ) ఇట్లనిరి. ఖాతముల్ మూమినీన్, ఖాతముల్ ఆరిఫీన్, ఖాతమున్నబియ్యీన్ అనే ప్రవక్తను అల్లాహ్ తఆలా మనకు ప్రసాదించెను. ఇలాగే వారిపై సంపూర్ణ గ్రంథము, సర్వోత్తమ గ్రంథమును అవతరింప జేసెను.

పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్వసించుట ఎంత వరకు అనివార్యమనే విషయమును తెలుపుతు వారు (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా ఇసుమంత అటు ఇటు జరిగినా అవిశ్వాసమని నేను భావిస్తున్నాను. దీనిని ఇసుమంత విడిచిన వాడు నరకవాసి అని నా విశ్వాసము.

పవిత్ర ఖుర్ఆన్, ప్రకృతి చట్టము మధ్య సమతుల్యమును వివరిస్తు వారు (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధన పవిత్రమైనది, సంపూర్ణమైనది. అది మానవ వృక్షపు ప్రతి శాఖను పోషిస్తుంది. పవిత్ర ఖుర్ఆన్ కేవలం ఒక్క కోణమును వివరించక అది ఒకప్పుడు క్షమాపణ, విస్మరణను బోధించును కాని ఆ క్షమించుట వివేకముతో, సమయానుసారమున్నచో కాని మరొక్కప్పుడు సదర్భానుసారము సముచితమైన చో నేరస్తున్ని శిక్షించుటకు బోధించును. కనుక వాస్తవముగా పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్ తఆలా సృష్టించిన ప్రకృతి చట్టమునకు అనుగుణంగా ఉన్నది. దీనిని ఎల్లప్పుడు మనము గుర్తుంచుకోవలెను. దేవుని మాటలు చేతలు సమానంగా ఉండవలెనను విషయము చాలా వివేకవంతమైనది. అనగా ఏ విధంగా ప్రపంచములో దేవుని పని కనిపిస్తుందో అదే విధంగా దైవ గ్రంథము ఆ పనికి అనుగుణంగా బోధించవలెను.

వారు (అ) ఇట్లనిరి. ఈ యుగంలో కూడ అల్లాహ్ తఆలా వింటాడని, మాట్లాడుతాడని నిరూపించు మతమే నిజమైనది. సారాంశమేమనగా నిజమైన మతములో అల్లాహ్ తఆలా తన సంభాషణ, మాటలతో తన ఉనికి గురించి సమాచారము అందించును. దేవున్ని గుర్తించుట చాలా కష్టమైన పని. దేవుని గురించి తెలుసుకొనుట ప్రపంచ వివేకులు, తత్వజ్ఞానుల పని కాదు. ఎందుకనగా భూమ్యాకాశములను చూసి ఈ ప్రణాళికబద్ధమైన ప్రపంచమును చూసి ఒక వివేకవంతుడైన సృష్టికర్త ఉండవలెనని మాత్రమే రుజువగుతుంది. కాని నిజంగానే ఆ సృష్టికర్త ఉన్నాడని మాత్రము రుజువు కాదు. ఉండవలెను ఉన్నాడు అనే విషయములో చాలా తేడా ఉన్నది. ఆ ఉనికి గురించి నిజమైన సమాచారము పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే అందిస్తుంది.

వారు (అ) ఇట్లనిరి. మాతో పోటీ పడి తమ సత్యమును నిరూపించుకోవలెనని ప్రతి జాతి, ప్రతి మత నాయకులను మేము ఆహ్వానించాము. కాని తన సత్యము కొరకు ఏదేని ఉదాహరణ ఆచరణ రూపంలో చూపించు మతము ఏదియును లేదు. మేము దేవుని శాసనమును సంపూర్ణ మహిమగా భావిస్తాము. మరో గ్రంథము దీనికి సరి తూగదని మా నమ్మకము, విశ్వాసము.

హుజూరె అన్వర్ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ (అ) ఉపదేశముల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ బోధనను తౌరాత్, ఇంజీల్‌తో పోల్చి ఇది సంపూర్ణ, పరిపూర్ణమని నిరూపిస్తు ఇట్లనిరి. ఆంగ్లేయుల ప్రభుత్వము కొనసాగుతున్న కాలములో వారు (అ) ధైర్యము, సాహసమును ప్రదర్శించి నిదర్శనములతో అన్ని మతములపై పవిత్ర ఖుర్ఆన్ ఆధిక్యతను నిరూపించిరి. అప్పుడు చర్చిల ప్రాబల్యముండెను. అయినను వారు (అ) ప్రవిత్ర ఖుర్ఆన్ అధిక్యత గురించి బహిరంగ సవాలు చేసిరి. ఎవరితో భయపడలేదు. ఎందుకనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాసునిగా పంపబడిన దైవ అవతారులుగా వారు (అ) వచ్చిరి. ఇదే విషయమును మనము వారి (అ) బోధన, లిటరేచర్‌లో చూస్తాము. ఇదే బోధనను అహ్మదియ్య జమాఅత్ అందరికి అందిస్తున్నది. పవిత్ర ఖుర్ఆన్‌లో మార్పులు చేస్తున్నారని, దానిని అగౌరవపరుస్తున్నారని అహ్మదియ్య జమాఅత్‌పై వ్యతిరేకులు నిందలు మోపుతున్నారు.

పవిత్ర ఖుర్ఆన్ ప్రాముఖ్యత, అవశ్యకత గురించి వారు (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ లక్ష్యము మొత్తం ప్రపంచ సంస్కరణగా నిర్ణయించబడెను. ఇది ఏదేని ప్రత్యేక జాతికి పరిమితం కాదు. అది మానవులందరి కొరకు వ్యాపించినదని చాలా స్పష్టంగా అది ప్రకటిస్తుంది. కావున ప్రతి ఒక్కరి సవరణ దాని ఉద్దేశము.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ శుభములు, స్థాయి అందస్తు గురించి ఇంకా అనేక పంక్తులు గలవు. వాటిని తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ.
عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*